# సీఎం కేసీఆర్‌ది ప్రజా సంక్షేమ పాలన ..

- బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..
- ఈసీనగర్‌లో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రచారం ..



చర్లపల్లి డివిజన్, ఈసీనగర్‌లో కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,

చర్లపల్లి, నవంబర్ 8 : దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్, మహాలక్ష్మినగర్, కుషాయిగూడ, తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించి పంపిణీ చేశారని, గ్రేటర్‌లో లక్ష ఇండ్లు నిర్మాణం చేపట్టి 70వేల ఇండ్లు పంపిణీ చేశారని, గ్రేటర్‌గా అదనంగా మరో లక్ష ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారని, గ్రేటర్ పరిధిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బస్తీ దవాఖానలను ఏర్పాటు చేశారన్నారు. అసరా పెన్షన్‌తో అర్హులైన వారికి చేయూతనందించేందుకు సీఎం కేసీఆర్ తగు చర్యలు తీసుకుంటున్నారని, నాలుగు వందలకే వంటగ్యాస్ సిలిండర్, రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో పేదరికం తగ్గించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పండాల శివకుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, బొడిగె రాజుగౌడ్, చెన్నయ్యగౌడ్, కడియాల బాబు, చల్లా వెంకటేశ్, సారా అనిల్, శ్రీకాంత్‌రెడ్డి, నరేశ్, లక్ష్మారెడ్డి, ఆనంద్‌రాజుగౌడ్, రెడ్డినాయక్, సురేశ్, సానెం రాజుగౌడ్, కొమ్ము రమేశ్, ఎంకిరాల నర్సింహా, వేణుగోపాల్‌రెడ్డి, కడియాల యాదగిరి, పల్లపు శ్రీనివాస్, రమేశ్, ము రళి, పాండు, సోమయ్య, ముత్యాలు, రవి, బాల్‌రాజు, పుష్పలత, నవనీత, సత్తెమ్మ, లలిత, రాధకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఉప్పల్, మల్లాపూర్‌లో బుధవారం జరిగిన మహిళల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రి హరీశ్‌రావును నాచారం డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ కలిశారు. ఈమేరకు సమావేశానికి స్వాగతం పలుకుతూ మొక్కను అందజేశారు. ఈకార్యక్రమంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ , తదితరులు పాల్గొన్నారు. – ఉప్పల్, నవంబర్ 8



కాప్రా డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, చిత్రంలో కార్పొరేటర్ స్వర్ణరాజు, సుడుగు మహేందర్‌రెడ్డి తదితరులు

## అన్నిరంగాల్లో అగ్రగామిగా తెలంగాణ

**ఈ ఘనత సీఎం కేసీఆర్‌దే..**

**బీఆర్ఎస్ అభ్యర్థి బండారిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి**

కాప్రా, చర్లపల్లి, మల్లాపూర్, నవంబర్ 8 : తెలంగాణ రాష్ట్రంను అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కాప్రా డివిజన్ బూత్ కమిటీ సభ్యుల శిక్షణ శిబిరానికి డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సుడుగు మహేం దర్‌రెడ్డిలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతిని తెలంగాణ రాష్ట్రం సాధించిందని, రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బూత్‌ల వారీగా ప్రచారం ముమ్మరం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా గడప గడపకు ఎన్నికల మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు తీసుకువెళ్లాలని, రాబోయే రోజుల్లో చేపట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ అందించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



పాదయాత్రలో భాగంగా నాచారంలో ఓటర్లతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



బీఎస్పీ నాయకులు ఎడ్ల పరమేశ్, తదితరులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

# ‘ఉప్పల్’లో గులాబీ జెండా ఎగరాలి..

**ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, నవంబర్ 8 : ఉప్పల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరేవిధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాచారంలోని పలు కాలనీల్లో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టోను తెలియజేస్తూ ప్రచారం కొనసాగించారు. కాలనీల అభ్యున్నతి బాధ్యత నాదని, మీరు భరోసాగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

***చిలుకానగర్‌లో ప్రచారం***

చిలుకానగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటు, మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, ఆటో శ్రీను, బాలేందర్, సుందర్, ఉపేందర్, గౌస్, షఫీ, నర్సింగ్, కుమార్, ప్రసాద్, చారి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

చిలుకానగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆకిటి బాల్‌రెడ్డి, మెట్టు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల బాల్‌రెడ్డి, పిన్నపురెడ్డి మల్లారెడ్డి, ల్యాగ నర్సింహారెడ్డి, ల్యాగ సంతోష్‌రెడ్డి, పాతపల్లి శ్రీనాథ్‌రెడ్డి, పొన్నాల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఎస్పీకి చెందిన ఎడ్ల పరమేశ్వర్, తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, మాస శేఖర్, మేడల మల్లికార్జున్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

***కాప్రా డివిజన్‌లో..***

కాప్రా, నవంబర్ 8: కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం బుధవారం కొనసాగింది. డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు బూత్‌లవారీగా ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్, ఓల్డ్‌కాప్రా కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని, ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు బద్రుద్దీన్, కొప్పుల కుమార్, రవీందర్‌రెడ్డి, కృష్ణాగౌడ్,సాయి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకానగర్ డివిజన్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్



బీఆర్ఎస్‌లో చేరిన చిలుకానగర్ నేతలతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**హెచ్‌బీకాలనీలో జోరుగా ప్రచారం**

రామంతాపూర్, నవంబర్ 8 : అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణానగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## బండారికి మద్దతు ఇవ్వండి ..

రామంతాపూర్, నవంబర్ 8 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్వబాబు యాదవ్ రామంతాపూర్ సెట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులను కలిసి కోరారు. అలాగే.. రామంతాపూర్ లింగాయత్ సమాజం వారిని కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు దీనికి సానుకూలంగా స్పందించిన వారు త్వరలో బండారి తో సమావేశం అవుతామన్నారు.


**IN THE COURT OF HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-Cum-IV ADDITIONAL METROPOLITAN MAGISTRATE:: MEDCHAL-MALKAJGIRI DISTRICT At L B NAGAR**
**O.S. NO: 710 OF 2023**

Between:
**KALLEM ANJAMMA & OTHERS**
**...Plaintiffs 1 to 5**
**And**
**THE TAHSILDAR MEDIPALLY MANDAL & ALL CONCERNED**
**...Defendants 1 & 2**

To All Concerned
That the above-named plaintiffs are filed the above suit for declaration to declare them as Class-1 Legal Heirs of deceased Late SADULA SANDAMMA who died intestate Dated 10.02.2023 Against you and another, said suit is posted on 29.11.2023 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 29.11.2023 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.

//By Order of the court//
Advocate on record of the suit
**Sd/- Y. Bharath,** Advocate
H.No: 2-81/59/43 Dwarakanagar phase 1, Chengicherla, Hyderabad 500098.
Ph:9618214652